శ్రీకాకుళం వార్త



## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఈఓ ధనుంజయ మజ్జి



కవిటి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఎంఈఓ ధనుంజయ మజ్జి అన్నారు. బుధవారం మండలం డిజిపుట్టుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం, పదవ తరగతి వంద రోజుల ప్లాను, రికార్డులను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా ఉండాలని ఇందులో తప్పనిసరిగా మెనూ పాటించాలని తెలిపారు. పదో తరగతి విద్యార్థుల్లో శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అలానే గ్రామస్తులతో మాట్లాడి పాఠశాలలో బడి బయట ఉన్న పిల్లలను కూడా చేర్పించాలంటూ అంతేకాక ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు స్వచ్ఛమైన త్రాగునీరు : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) మత్స్యకారులకు స్వచ్ఛమైన నీటిని అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం మండలం కవిటి పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పనకు నడుము కట్టామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్ పందల కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ మణి చంద్రప్రకాష్, పిఏసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, మాజీ సర్పంచ్ ఆరింగి మధు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి పుల్లటి సంతోష్, తెలుగుదేశం నేతలు బెందాళం తిరుమలరావు, మాజీ ఎంపీటీసీ పొందూరు బాలకృష్ణ, వజ్ర రంగారావు, మండల పరిషత్ ఏవో శ్రీనివాసరెడ్డిలతోపాటు పలువురు అధికారులు, తెలుగుదేశం నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ, ప్రాధాన్యతపై అవగాహన



కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పిఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్, ఎం.ఎస్.పల్లిలో మట్టి నమూనాల సేకరణ మరియు దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అమదాలవలస సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కు చెందిన కె.కృష్ణారావు అసిస్టెంట్ డైరెక్టర్, బి.రవికుమార్ అగ్రికల్చర్ ఆఫీసర్, బి.పద్మనాభం అగ్రికల్చర్ ఆఫీసర్, కె.సురేష్ కంచిలి మండల వ్యవసాయాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ ఎస్ఎస్‌హెచ్‌సి పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానం, మట్టి పరీక్షల అవసరం, పంట దిగుబడుల పెంపులో మట్టి ఆరోగ్య ప్రాముఖ్యత వంటి అంశాలపై విద్యార్థులకు విశదంగా వివరించారు. మట్టి పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగం, భూసారాన్ని కాపాడు కోవడం ఎలా అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శివప్రసాద్, సైన్స్ టీచర్, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ అధికారులు సమాధానాలు ఇచ్చి, భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో ఉన్న అవకాశాలపై ప్రోత్సాహకరంగా మాట్లాడారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మట్టి ఆరోగ్యం పట్ల ఆసక్తి పెరిగిందని, భవిష్యత్తులో ప్రకృతి వనరుల సంరక్షణలో వారు చురుకుగా పాల్గొంటారని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## గ్రేట్ రిపబ్లిక్ డే సేల్

అరసవిల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కంపెనీ వారి మొదటి పెద్ద షాపింగ్ ఈవెంట్ ద గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026లో కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొనటం, భారీగా డిమాండ్ కనిపించిందని అమెజాన్ ఇండియా బుధవారం రిపోర్ట్ చేసింది. కస్టమర్లు ప్రీమియం ఉత్పత్తులకు అప్‌గ్రేడ్ అయ్యారు, ఆరోగ్యవంతమైన జీవన శైలులను అవలంభించారు. ఆశయాలు మరియు అవసరాలకు కావలసిన సామాగ్రి కోసం కూడా కస్టమర్లు కొనుగోళ్ళు చేశారు. ఇందుకు విస్తృతశ్రేణి ఉత్పత్తులు, వేగవంతమైన డెలివరీ, నిరాఘాటమైన అనుభవం దోహదం చేశాయి. ప్రైమ్ డే కస్టమర్లు అదేరోజు డెలివరీ కోసం చేసిన ఆర్డర్లు గత ఏడాదితో పోలిస్తే 2.5 రెట్లు పెరిగాయి. 'ద అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ పలు కీలకమైన ట్రెండ్లను పటిష్టం చేసింది. అందులో, మొదటిసారి కస్టమర్లు అయినవారు ప్రత్యేకించి 2వ మరియు 3వ శ్రేణి పట్టణాలకు చెందినవారు బలంగా పాల్గొనటం. స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఫ్యాషన్ మరియు సౌందర్య సాధనాల శ్రేణుల వ్యాప్తంగా ప్రీమియమైజేషన్ వైపుకు మొగ్గు స్పష్టంగా కొనసాగటం మాకు కనిపించింది. కస్టమర్లు ఏఐ సుసజ్జితమైన ఫీచర్లను ఉపయోగించి, విషయాలను తెలుసుకుని తమకు కావలసిన ఉత్పత్తులను నిర్ణయించుకునే వైఖరి పెరిగింది.

## జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం

### -భావనపాడులో పార్టీ జెండా ఆవిష్కరణ సభలో తిలక్



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే మనందరి లక్ష్యమని ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుని వలే పని చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలం భావనపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి జెండాను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న వైఎస్ఆర్సిపి నాయకులపై దాడి చేసి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎన్ని దాడులు చేసిన అక్రమ కేసులు పెట్టిన ప్రజల తరపున నిరంతరం వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలందరూ మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు, మహిళలకు తిలక్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బుద్ధా మోహన్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బి.రాజ్యలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మార్పు నాగభూషణరావు, జీరు బాబురావు, చిన్ని జోగారావు, బై ధర్మారావు, కారాడ చిన్నబాబు, బత్తిని పకీరు, బి.వాసుదేవరావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : సీతంపేట మండలంలో డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. బుధవారం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.4.78 కోట్లు నిధులతో మంజూరైన 12 డోలీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అమిరామానుగూడ, జగతపల్లి నాయుడుగూడ, జాతపు జగతపల్లి, కొండాడ రోడ్డు, బీడిమానుగూడ, పొండ్ర జెట్టి రోడ్డు, జలుగుగూడ, అంటిమానుగూడ, ఎగువ దారబందం, నడిమిదారబందం గ్రామాలకు రహదారి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి. సవరతోట ముఖలింగం, నాగేశ్వరరావు, సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలి

వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని ఐటీడీఏ సీతంపేట ఉప విద్యాశాఖ అధికారి నారాయుడు అన్నారు. బుధవారం మండలంలోని గంగమ్మ పేట ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులంతా మరొక్కసారి రివిజన్ చేసుకొని మెరుగైన ఫలితాలను అందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ముస్తాబు కార్యక్రమం అమలు తీరును, పాఠశాల పరిసరాలను, బాత్రూమ్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ రాములమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. భాస్కరరావుతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నేరుగా ఈ క్రాఫ్‌ను నమోదు చేసుకోవచ్చు : ఏడి రత్నకుమారి



వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : రైతులు ఎవరికి వారే నేరుగా ఈ క్రాఫ్‌ను నమోదు చేసుకోవచ్చని వ్యవసాయ శాఖ ఏడి రత్నకుమారి అన్నారు. బుధవారం మండలంలోని తూడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏపిఏఐఎంఎస్ యాప్ రైతులు మొదట ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని అందులో రిజిస్ట్రేషన్ ఆధార్ నెంబరు ద్వారా పిన్ జనరేట్ చేసిన పిదప రైతులు స్వయంగా ఆప్షన్స్‌లోకి వెళ్లి తమ పంటను తామే నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంట నమోదులో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా లేదా రాంగ్ క్రాప్ బుకింగ్ జరిగినా సంబంధిత వ్యవసాయ సహాయకులకు తెలియజేయాలని ఆమె కోరారు. అంతేకాకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఏపీఎఫ్ఆర్ పెండింగ్ రైతులకు నమోదు సంఖ్య పొందవచ్చునని తెలిపారు. ఈ నమోదు సంఖ్య పొందడం అందరి రైతులకు తప్పనిసరి అని, గత సంవత్సరం చేయించుకొని రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని కలిసి నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, విఏఏ, లైవ్ స్టాక్ ఆఫీసర్ ప్రసాద్, తూడి పంచాయతీ సెక్రెటరీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కె.సుభాషిని, రైతులు తదితరులు పాల్గొన్నారు

## శాశ్వత ఉపాధ్యాయుడుని నియమించాలి




కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండలంలోని మాసాహెబ్‌పేట పంచాయతీ, కమలనాభపురం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడును నియమించాలని సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, హేమసుందరరాజు కోరారు. ఇటీవల ఉపాధ్యాయుడు ఉద్యోగ విరామణ పొందటం వల్ల ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల మూడు రోజులు పాటు సీఆర్‌పీతో పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించామని ఎంఈవో 2 గోవిందరావు తెలిపారు. అయితే బుధవారం ఏ ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోవడం వల్ల విద్యార్థులే ఉపాధ్యాయులయ్యారు. ఈ విషయమై సర్పంచ్ ఎంఈవో 2తో సంప్రదించగా నరేంద్ర అనే ఉపాధ్యాయునికి పాఠశాలకు వెళ్లమని చెప్పామని ఆయన కూడా మంగళవారం వరకు సెలవులో ఉన్నాడని ఆరోగ్య సమస్య వలన పాఠశాలకు వెళ్లలేదని ఆ ఉపాధ్యాయుడు తన దష్టికి తీసుకువచ్చాడని అయితే బుధవారం సీఆర్‌పీకి పట్టుకొని 10 గంటలకు పాఠశాలకు వెళ్లటం జరిగిందన్నారు. ఈ సమస్యను విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయుడు రాకపోవడంతో ఉదయం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.

## విద్యార్థుల్లో మార్పు తేవాలంటే ముస్తాబు చేయాల్సిందే



సీతంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: విద్యార్థుల్లో మార్పు తీసుకు రావాలంటే ముస్తాబు చేయాల్సిందేనని ఐటిడిఏ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయుడు స్పష్టం చేశారు. బుధవారం ముత్యాలు గంగంపేట ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని టెన్త్ పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. జిసిడిఓ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలతో ప్రాణ భయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో కుక్కల వలన ప్రాణభయం ఉందని దంత గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు కళాశాల అధ్యాపకుడు చల్ల వెంకటరమణ తెలిపారు. కోటబొమ్మాళి నుంచి ద్విచక్రవాహనంపై నేను నా కుమార్తె వెళ్తుండగా వంశధార కాలువపై ఉన్న బ్రిడ్జి దాటిన తరువాత మలుపులో ఉన్న కుక్కలు నన్ను వెంబడించాయని ఎంతో స్పీడ్‌గా వెళినా అవికూడా అంతే స్పీడ్‌గా నా వెంట వచ్చాయని, మధ్యమధ్యలో కుక్కలను వారించినప్పటికీ ఫలితం లేకపోయిందని ప్రాణ భయంతో మెండపేట గ్రామం దాటిన తరువాత కుక్కల బారి నుంచి బయట పడ్డామని ఆయన అవేదన వ్యక్తం చేశారు. అయితే కురుడు సచివాలయంకు చెందిన సిబ్బంది చూసుకోవాలని ఆయన అన్నారు. కుక్కలు ఉన్న ప్రాంతంలో కోళ్ల ఫారం ఉండటం వలన కోళ్ల వ్యర్థాలు పార వేయటం వలన కుక్కలు అక్కడే ఉండటం, మనుషులను వెంబడించటం భయ బ్రాంతులకు కలుగజేస్తున్నాయి. సంబందిత సచివాలయ సిబ్బంది, వెటనరీ అసిస్టెంట్ ఈ విషయం గమనించాలని ఆయన కోరారు. స్పందింకపోతే ఎంపీడీవోకు, తహసీల్థార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు. పాకివలస గ్రామస్తులు కూడా సమస్య అక్కడే ఉందని ఉన్నతాధికారులు దష్టికి తీసుకు వెళాతామని సంబంధిత కార్యదర్శి స్పందించాలని ఆయన కోరారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



కొత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించి, నిలిపివేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని సిఐటియు కన్వీనర్ పనస రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లు, పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ పలు డిమాండ్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌ల వల్ల పని గంటలు పెరిగి, కార్మికులకు రక్షణ కరువవుతోందని, వాటిని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. గతంలో అమలైన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గారుస్తోందని, మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలతో కార్మికులను అణచి వేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12వ తేదీన భవన నిర్మాణ కార్మికులందరూ పనులు బంద్ చేసి, స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం జరిగే ఈ పోరాటంలో ప్రతి కార్మికుడు భాగ స్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.సత్యం, ఎల్.వెంకటరావు, జి.సూర్యనారాయణ, ఎస్.కృష్ణ, డి.చిన్నారావు, జి.రాజు, టి.ప్రసాద్, పి.సూర్య నారాయణ, బి.రామారావు, డి.కృష్ణ ప్రసాద్, వి.ఆనంద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు కృషి చేయాలి

### నరసన్నపేట ఎంఈఓ ఉప్పాడ శాంతారావు



నరసన్నపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త నరసన్నపేట మండలం ఎంపియుపి స్కూల్ దూకులపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు విద్యార్థుల అకడమిక్ స్టాండర్డ్స్, సబ్జెక్టు వారీగా నోటు పుస్తకాలు ఉపాధ్యాయులు సరిదిద్దాలని, సెల్ఫ్ ఎస్సెస్మెంట్ పుస్తకాలను నరసన్నపేట మండల విద్యాధికారి ఉప్పాడ శాంతారావు పరిశీలించారు. అనంతరం పాఠశాల పర్యవేక్షణ, టిఏఆర్ఎల్, జిఎఫ్ఎల్ఎన్ నిర్వహణ, మధ్యాహ్న భోజన నిర్వహణ పరిశీలించి అందరికీ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలలో తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు ప్రవేశాలు పెంచే విధంగా కృషి చేయాలని అవసరమైతే గ్రామ పెద్దలు సహకారం, మండల విద్యాశాఖాధికారులు సహకారంతో విద్యార్థులు నమోదు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్లుకు మహర్దశ

### -రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన



ఆమదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. పొందూరు మండలంలో తాడివలస గ్రామానికి 2 కోట్ల 85 లక్షలతో నిర్మించిన రహదారులను బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రహదారి మార్గాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడిన పలు గ్రామ ప్రజలకు ఇది ఒక చిరకాల స్వప్నం నెరవేరిన సందర్భంగా నిలిచిందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు, అత్యవసర అవసరాల సమయంలో ఎదురైన సమస్యలకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి భీష్మ, సర్పంచ్ తమ్మినేని మణెమ్మ, సీపాన శ్రీ రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం



పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్సార్ సీపీ క్రమశిక్షణా కమిటీ సభ్యులు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం, కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు.

## ఆక్రమణ స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలి

### తహసీల్దార్, డిప్యూటీ ఎంపీడీఓలకు వెంకటేశ్వర కాలనీ యువకులు వినతి



రణస్థలం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండల కేంద్రం జేఆర్‌పురం వెంకటేశ్వర కాలనీ 16వ జాతీయ రహదారి అనుకొని సర్వేనెంబరు 4/3లో ప్రభుత్వ స్థలాన్ని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని కోరుతూ బుధవారం వెంకటేశ్వర కాలనీ యువకులు రణస్థలం తహసీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్‌లకు వినతి పత్రాలు అందజేశారు. సర్వేనంబర్ 4/3లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని అధికారులకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రానికి కనీసం బస్ షెల్టర్ కూడా లేదని ఈ స్థలంలో బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ స్థలం ఆక్రమణపై సోమవారం వార్త ప్రధాన దినపత్రికలో ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదారులు స్థలానికి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా తొలగించడం పాఠకులకు విధితమే.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మండలం కొలిగాం గ్రామంలో వి.బి.జి నిధులు 40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఘగరాసుని అమ్మ వారి ఆలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజ చేసి అనంతరం రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజు, దక్కత ఢిల్లీరావు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు ఎల్.పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, పి.బాబ్జీ, బుద్ద మణి చంద్ర ప్రకాష్, సదానందరౌళో, శ్రీనివాస్ రౌలో, ఎస్ సహదేవ్, ఎం.సూర్యనారాయణ, బాసుదేవు రౌళో, ప్రకాష్ చంద్ర నాయక్, సూర్యనారాయణ, మాధవ, ప్రసాద్, యువరాజ్, రామారావు, డి.భాస్కర్, సారథి, నారాయణ, శేషగిరిరెడ్డి, లోహిదాస్, వి.ధర్మరాజు, బాలరాజు, మురళి, అప్పన్న, మోహన్, వెంకటరావు, కృష్ణ మండల, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం



ఆమదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సోషల్ సొసైటీ ట్రాన్స్‌ఫరేషన్ అధికారి చిగురుపల్లి వెంకటేష్(చిన్ను) అన్నారు. ఆమదాలవలస మండలం దూసి గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌టి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు కోసం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ మోసాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇన్సూరెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ సూచించారు. ఎటిఎం కార్డ్స్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. బ్యాంకుల వద్ద ఇబ్బందులు పడకుండా సులువుగా నగదును ఏటీఎం ద్వారా డ్రా చేసుకోవచ్చునని తెలియజేశారు. ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కె.సంతోష్ కుమారి, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎ.హరినాథ్, బొడ్డేపల్లి చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన మఖరాంపురం జట్టు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: వెచ్చా జయంతి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం మకరాంపురం కవిటి జట్ల మధ్య మ్యాచ్ జరగగా ఉదయం కవిటి టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా నిర్ణీత 20 ఓవర్లకు గాను మఖరాంపురం జట్టు 203 పరుగులు చేయగా, మఖరాంపురం బ్యాట్స్‌మెన్ 55 పరుగులు చేశాడు. కవిటి బౌలర్ వెంకి 4 వికెట్లు తీసుకోగా అనంతరం కవిటి జట్టు 20 ఓవర్లకు గాను 139 పరుగులకు ఆలౌట్ అయ్యారు. కవిటి బ్యాట్స్‌మెన్ ప్రకాష్ 48 పరుగులతో ఔట్ కాగా మఖరాంపురం బౌలర్ చినరాజు 4 వికెట్లు తీసి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా చిన్నరాజు ఎన్నుకోబడ్డాడు. అంపైర్లుగా మున్నా, లోకు బెహరా వ్యవహరించారు. మ్యాచ్‌కి కేశవరావు బత్తిన కృష్ణయ్య, కాళ్ల దిలీప్ వ్యవహరించారు.


## వీరఘట్టం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా...

### రహదారులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : తన సొంత మండలమైన వీరఘట్టం పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని, ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రం వీరఘట్టంలోని అత్యంత అవసరమైన ఆర్ అండ్ బి బంగ్లాకు వెళ్లే రహదారి, అంబేద్కర్ జంక్షన్ నుండి కృష్ణ థియేటర్‌కి వెళ్లే రహదారి, కొట్టుగుమడకు వెళ్లే మూడు సీసీ రహదారులు డ్రైనేజ్‌లకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరూ, ఎన్నడూ చూడలేని విధంగా వీరఘట్టం పట్టణ రూపురేఖల్ని మారుస్తానని ఆయన చెబుతూ, ఇప్పటికే పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఆయన అన్నారు. భవిష్యత్తులో పట్టణంలోని రహదారులు లేని అన్ని వీధులకు సీసీ రహదారులు, డ్రైనేజీలు నిర్మించే విధంగా రూపకల్పన చేశామని ఆయన అన్నారు. పట్టణ మౌళిక సదుపాయాల కోసం నేడు ఒక కోటి 45 లక్షల రూపాయలు నిధులను వెచ్చిస్తూ ఈ రహదారులు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మూడు రహదారులు ప్రజలకు ఎంతో అత్యవసరమని ఎన్నో ఏళ్ళు నుండి ఈ రహదారులు గోతుల మయమై పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ఇదే విషయాన్ని సంబంధిత నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన గుర్తుచేశారు. దీన్ని గుర్తించి భారీగా నిధులను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ముందుగా కూటమి నాయకులు ఎమ్మెల్యే జయకృష్ణకు ఘన స్వాగతం పలికారు. ప్రజలు కూడా తమ కష్టాలు ఎమ్మెల్యే ద్వారా తీరుతున్నాయని గుర్తించి వారు కూడా శంకుస్థాపన కార్యక్రమానికి స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చారు. మాజీ ఏఎంసి చైర్మన్ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బల్ల హరిబాబు, స్థానిక నాయకులు జంపు శేఖర్, సీనియర్ తెలుగుదేశం నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్, కూటమి నాయకులు మత్స వెంకటరమణ,వారాడ పారినాయుడు, జనసేన జానీ, చుక్క శ్రీనివాసరావు, అచ్యుతరావు పాల్గొన్నారు.

## గ్రూప్-2 విజేతకు ఘన సన్మానం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల లో విజయం సాధించి ఏఎస్ఓగా ఎంపికైన కొండల రమేష్ (కొండపేట) విద్యాభ్యాసం చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటబొమ్మాళిలో మంగళవారం ఘనంగా సన్మానించారు. 2014- 2016 విద్యాసంవత్సరాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోటబొమ్మాళిలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి అయిన కొండల రమేష్ సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆరంగి అప్పన్న మాట్లాడుతూ క్రమశిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమేనని తెలిపారు. రమేష్ విజయం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

